కథ

డా. కొఠారి వాణీచలపతిరావు

**రంగు రంగుల గాజులంటే చెప్పలేనంత ఇష్టం గౌతమికి. అనేక రంగులు గౌతమి డ్రస్సింగ్ టేబుల్ మీది చెక్కస్టాండులో కొలువై వుంటాయి. ఏ రంగు డ్రస్ మీదికి ఆ రంగు గాజులు ఆమె చేతులను అప్పటికప్పుడు అలంకరిస్తూ వుంటాయి. అటూ, ఇటూనో లేక మూడేసి గాజుల మధ్యనో వేసుకునే లావుగా వుండే గోట్లు రకరకాల డిజైన్లవి. ఆమె చేతులకు మరింత శోభను తెస్తూ వుంటాయి వింతగా మెరుస్తూ.**

# గాజుల చేతులు

ఇంటిముందు నుంచి గాజుల మలారం వెళ్ళటం ఆలస్యం పరుగున వెళ్ళి పిల్చుకొచ్చి- చాపేసి కూర్చోబెడుతుంది గౌతమి.

అవి చాలవన్నట్లు ఆమె తండ్రి, అన్నలు ఎవరు పట్నం వెళ్ళినా గౌతమి కోసం ప్రత్యేకమైన గాజులు కొని తెస్తూవుంటారు. హైదరాబాద్ వెళ్తే చార్మినార్‌లోని చుడీబజార్ నుంచి రాళ్ళగాజులు, తిరుపతి వెళితే పద్మావతీ అమ్మవారి గాజులు, ఇలా...

గౌతమికి అంతగా గాజుల మీద మోజు కలగటానికి ఒకరకంగా వాళ్ళ అమ్మ కౌసల్యే కారణం.

వరసబెట్టి ముగ్గురు మగపిల్లలు పుట్టగానే..ఒక్క ఆడపిల్ల కోసం తపించిపోయింది ఆమె మనసు. 'ఆడపిల్ల అయితే రకరకాల డ్రస్సులు తొడగవచ్చు. రంగు రంగుల గాజులు వేయించవచ్చు. రోజుకో విధంగా బొట్టు పెట్టవచ్చు. రెండు జడలల్లి సిల్కు రిబ్బన్లతో కుచ్చులు పెట్టవచ్చు' అని కలలు కంది. ''ఇంకా ఎంతమందిని కంటావ్? ఆపరేషన్ చేయించుకో'' అని ఎంతమంది చెప్పినా ఆడపిల్ల మీది ఆశతో అట్టాగే వుండిపోయింది. ఎన్నో పూజలు చేసింది...ఎంతమంది దేవతలకో మొక్కుకుంది. చివరకు ఎలాగయితేనేం...ఏ దేవతో కరుణించినట్టు గౌతమి పుట్టింది. కౌసల్య ఆనందానికి అవధులే లేవు. ఎన్నోరకాల ఫ్రాకులు కుట్టించింది. ఎన్నెన్నో నగలు చేయించింది. ఏడాది దాటినప్పటి నుంచే పట్టులంగాలు కుట్టించింది. చేతులకు రంగురంగుల రబ్బరు గాజులు వేయించటం మొదలుపెట్టింది. తోపుడు బండిమీద గాజులు అమ్ముతూ ఇంటి ముందునుంచి వెళ్ళటం కంటబడితే చాలు గౌతమి ఎప్పుడు పెద్దదవుతుందా...ఎప్పుడు మట్టిగాజులు వేయించాలా...అని ఉవ్విళ్ళూరేది కౌసల్య. చూస్తూ చూస్తుండగానే మూడేళ్ళ పిల్లయి ముద్దులు మూటగట్టడం మొదలుపెట్టింది గౌతమి. అదిగో అప్పుడు మొదలయిన గాజుల పరంపర, తను పెద్ద మనిషి అయినప్పుడు ఉగ్రూతలూగి, ఇప్పుడు పదహారేళ్ళ పడుచుదనం వచ్చేవరకూ నిరాఘాటంగా సాగిపోతూనే వుంది. గౌతమిని ఎవరు చూసినా ముందు వాళ్ళ కళ్ళు..ఆమె గాజుల చేతుల మీద పడతాయి. 'అబ్బ! ఎన్ని గాజులో..' అనుకుంటారు అందరూ. మొదటిసారి చూస్తున్న పడుచుపిల్లలయితే 'ఇన్ని గాజులు ఎందుకు వేసుకుంటావ్..ఇప్పుడు ఇది ఫ్యాషనా?' అని అడుగుతారు. జీన్స్‌ప్యాంటు, టీషర్టు, కత్తిరించిన జుట్టు, మొండి చేతులతో వుండే మోడ్రన్ అమ్మాయిలు గౌతమి వంక విచిత్రంగా చూడటం కూడా జరుగుతూ వుంటుంది. ఎవరు ఏం అడిగినా, ఎవరు ఎలా చూసినా లెక్కచేయదు గౌతమి. ఈ చేతి మునివేళ్ళతో ఆ చేతిగాజులను, ఆ చేతి మునివేళ్ళతో ఈ చేతి గాజులనూ సవరించుకుంటూనో, లెక్కించుకుంటూనో తన లోకం తనదిగా..తన ఇష్టం తనదిగా ఉంటుంది.

ముగ్గురు అన్నయ్యల ముద్దుల చెల్లి గౌతమి.

అక్కచెల్లెళ్ళు ఎవరూ లేకపోవటంతో ఆమె ఆటలన్నీ అన్నలతోనే. అన్నలు గోలీలాడుకుంటుంటే తనూ పట్టులంగా పైకి దోపి గోలీలాడుతుంది. అటుపక్క ఇటుపక్క వికెట్లు నిలబెట్టి వాళ్ళు క్రికెట్ ఆడుతుంటే తనూ చిన్నన్న ప్యాంటు, షర్టు వేసుకుని, తెల్లటోపీ పెట్టుకుని క్రికెట్ ఆడుతుంది. వాళ్ళు చింత చిగురు కోయటానికి చింత చెట్టు ఎక్కితే, తనూ నడుముకు తుండుగుడ్డను జోలెలా కట్టుకుని చెట్టెక్కి చకచకా చిగురు కోస్తుంది.

అది చూసి తల్లి ''మగరాయడిలా ఆ చెట్లు ఎక్కడం, గోడలెక్కటం ఏమిటే? లేకలేక పుట్టిన ఆడపిల్లవు! పదహారణాల పడుచుపిల్లలా సుకుమారంగా, లలితంగా..కాలుకింద పెట్టనివ్వకుండా పెంచుకోవాలని నేను చూస్తుంటే వీళ్ళ సావాసం పట్టి, వీళ్ళతో తిరిగి నీకన్నీ మగలక్షణాలు వస్తున్నాయి'' అని కోపం చేస్తే, రెండు ముంజేతులూ పైకెత్తి చేతుల గాజులు గలగలలాడిస్తూ 'నేను ఆడపిల్లనని ఇప్పుడయినా ఒప్పుకుంటావా?' అనే అర్థం వచ్చేలా అదోలా నవ్వింది గౌతమి.

ఆ నవ్వు తల్లి కౌసల్యకు 'అంతవరకూ తను తన కూతుర్ని అన్న మాటలు తొందరపడి అనలేదు కదా' అన్న అనుమానాన్ని ఆమెకే కలిగించేలా చేసింది.

ఆ సాయంత్రం-జరీ అంచు పావడా కుచ్చెళ్ళు పైకి దోపుకుని, చేతిలో చీపురు పట్టుకుని ఇంటి ముంగిలి అంతా ముద్దుగా ఊడ్చి ముగ్గులేస్తున్న గౌతమిని చూసాక ఆమె అనుమానం నిజమేనన్న నిర్ణయానికి వచ్చింది కౌసల్య.

అయినా- ఎందుకయినా మంచిదని రోజుకొకసారయినా ఆడపిల్లలు ఎలా నడుచుకోవాలో హితబోధ చేయటం మొదలుపెట్టింది.

ఓరోజు-

''చూడు గౌతమీ! ఆడపిల్ల నడిస్తే భూమి కందిపోతుందేమోనన్నంత నెమ్మదిగా నడవాలి. ఆడపిల్ల మాట్లాడితే..ఆ మాట అసలు పెదవిదాటి వచ్చిందా లేదా అన్నట్టు వుండాలి. అణకువ, నెమ్మదితనం, నాజూకుతనం ఆడదానికి పెట్టని ఆభరణాల లాంటివి. రేపు పెళ్ళి చేసుకుని అత్తవారింటికి వెళ్ళవలసిన ఆడపిల్లవు. కనుక ఇలాంటివన్నీ ఇప్పటినుంచే నేర్చుకోవాలి. లేకుంటే 'తల్లిపెంపకం ఇలా తగలడిందని' నన్ను ఆడిపోసుకుంటారు'' అని చెబుతుంటే, ''అలాగే లేమ్మా! ఉండు అవతల అన్నయ్యలు కరాటే ఫైట్ ప్రాక్టీసు చేస్తున్నారు..చూసొస్తా!'' అని బయటికెళ్ళిపోయింది గౌతమి.

''ఏం పిల్లో ఈ పిల్ల! దీన్ని అర్థం చేసుకోవటం చాలా కష్టం'' అనుకుంటూ ఇంటి పనులలో నిమగ్నమైపోయింది కౌసల్య.

గౌతమి అర్థంకాని మనస్తత్వానికి అదొక్కటే కాదు- ఇంకా చాలా ఉదాహరణలున్నాయి.


గలగలపారే గోదావరి నదిలా అందంగా నడుస్తూ జూనియర్ కాలేజ్‌గేటులో అడుగుపెడుతున్న గౌతమిని వెనకనుంచి చూసి వెంటబడ్డాడు ఓ రాలుగాయి.

''ఆహా! ఏమందం..ఏం చందం..ఎంతటి వయ్యారం..ఇంత గ్లామరెస్ గర్ల్‌ను ఇంతకు ముందు నేనెప్పుడూ చూడలేదు..'' అంటూ వెనక వెనకనే రావటం మొదలుపెట్టాడు ఆ పోకిరీ పిల్లాడు. 'ఏదో వాగుతున్నాడు వాగుకోనీలే..' అంటూ ముందు పట్టించుకోలేదు గౌతమి. దాంతో అతగాడికి మరింత ధైర్యం పెరిగిపోయి..''ఆహా..ఆ ఎత్తులు, పల్లాలు..ఆ నడుము ముడతలు...'' అంటూండగానే చటుక్కున స్ప్రింగ్‌లా వెనక్కి తిరిగి గాజుల చేతులతో మూతిమీద ఫెడీమని ఒక్కటిచ్చింది. అంతే గాజులు చిట్లి గలగల రాలటమే కాదు, గాజుముక్కలు అతగాడి ముఖాన్ని చీల్చి...కొన్ని మూతి మీద దిగబడిపోయాయి. అంతే! 'అబ్బా!' అంటూ ముఖం చేతుల్లో దాచుకుని నలుగురూ పోగవ్వకముందే అక్కడినుంచి కాలికి బుద్ధిచెప్పాడు ఆ కుర్రాడు.

అటుపక్కగా వెళుతున్న మగపిల్లలు కొంతమంది ఆ శబ్దానికి తలల తిప్పి చూసి ఆశ్చర్యంతో నోరెళ్ళబెట్టారు.

అటు వెళుతున్నవాళ్ళలో ఆడపిల్లలూ వున్నారు..! వాళ్ళూ తలలు తిప్పి చూసారు..మెరిసే కళ్ళతో ప్రశంసిస్తున్నట్లుగా ఉన్నాయి వాళ్ళ చూపులు.

ఒకమ్మాయి అయితే దగ్గరికి వచ్చి షేక్‌హ్యాండ్ ఇచ్చి 'వెరీగుడ్' అని కూడా అంది.



ఇలాంటిదే మరో సంఘటన మరోరోజు-

ఓ రోజు-కొత్తగా కొనుక్కున్న డ్రస్ మీదికి మ్యాచింగ్ బ్యాంగిల్స్ కోసం లేడీస్ ఎంపోరియమ్‌కెళ్ళింది గౌతమి. షాపింగ్ ముగించుకుని వచ్చి బస్టాండులో నిల్చుంది. ఆమె వెనకగా సిమెంట్ బెంచీ మీద కూర్చున్న ఇద్దరు నడివయసు మగవాళ్ళు ఏదో విషయమ్మై వాదించుకుంటూ వున్నారు.

''...ఈ విషయం ఇంతటితో పోనివ్వను...ఇప్పుడు అక్కడికి వెళ్ళాక తప్పు నీదని బుజువైతే వదిలేది లేదు...'' అంటున్నాడు ఒకతను.

''ఏం చేస్తావ్..తలగొట్టి మొలేస్తావా..నువ్వేం అన్నా, ఏం చేసినా పడివుండటానికి నేనేమయినా ఇక్కడ గాజులు తొడిగించుకొని ఉన్నానా..'' అంటున్నాడు రెండోవాడు.

ఆ ఆఖరి మాటలు చెవులబడగానే చటుక్కున వెనక్కి తిరిగి, కళ్ళలో నిప్పులు కురిపిస్తూ ''ఏయ్..మిస్టర్..హోల్డ్ యువర్ టంగ్..'' అంది గౌతమి.

ఊహించని ఆ హఠాత్ సంఘటనకు ఇద్దరూ విస్తుపోయారు.

''ఎవరు మీరు? మేమేదో మాట్లాడుకుంటుంటే మధ్యలో మీ జోక్యం ఏమిటి?'' అన్నాడు ఆ ఇద్దరిలో ఒకతను.

''మీ మాటల్లో జోక్యం చేసుకోవటం లేదు. ఇందాక మీరన్నారే గాజులు తొడిగించుకుని ఉన్నానా..అని. ఆ మాటను నేను అబ్జెక్ట్ చేస్తున్నాను. ఆడవాళ్ళను కించపరిచే హక్కు మీకెవరిచ్చారు? మగవాళ్ళే మొనగాళ్ళు, ఆడవాళ్ళు అబలలు అనా మీ ఉద్దేశం- పబ్లిక్ ప్లేస్‌లో లేడీస్‌ను ఇన్సల్ట్ చేస్తూ మీరన్న ఆ మాటను విరమించుకోకపోతే.. అదిగో..ఆ ఎదురుగా వున్న పోలీస్‌స్టేషన్‌కు వెళ్ళి మీమీద కంప్లయింట్ చేస్తాను..'' అంది గౌతమి.

ఆ మాటలతో వెర్రి ముఖాలేసుకుని చూసి..''ఆమెతో మనకెందుకు పోదాం పదరా..'' అనుకుంటూ ఆ ఇద్దరూ అక్కడినుంచి వెళ్ళిపోయారు.

'ఈ మగవాడికి ఆడదంటే ఎంత అలుసు! స్త్రీ సంబంధిత వస్తువులంటేనే కాదు, స్త్రీ సంబంధిత బంధుత్వాలన్నా వీళ్ళకు చులకనే. భార్య అన్నో, తమ్ముడో..వీళ్ళకు బావమరిది అయితే అది వీళ్ళకు 'సాలా..' అన్నది పరభాషా తిట్టుపదం. 'నేను ఆడదాన్నా..', 'నేను గాజులు తొడిగించుకున్నానా..' ఏమిటీ మాటలు? కాలం ఎంత మారుతున్నా ఈ మగవాళ్ళు మాత్రం మారరు' అనుకుంది గౌతమి కోపంగా. దటీజ్ గౌతమి!


★ ★ ★

గౌతమి పెళ్ళి కూతురయింది.

నుదుట కళ్యాణ తిలకంతో, బుగ్గన చుక్కతో, చేతులనిండా ఆకుపచ్చ గాజులతో కుందనపు బొమ్మలా పెళ్ళిపీటల మీద కూర్చుంది గౌతమి.

వరుడు అందగాడు, పెద్ద ఉద్యోగం, మంచి ఆర్థికస్థితి కలవాడు.

పెళ్ళిచూపుల్లో గౌతమిని చూడగానే 'అమ్మాయి బాగుంది' అనుకున్నాడు.




కానీ మోటుగా చేతులకు అన్నన్ని గాజులే నచ్చలేదు. ఆ అలవాటు మాన్పించాలని నాలుగు బంగారపు గాజులను నిశ్చితార్థం నాడే తల్లితో పెట్టించాడు.


ఆ తరువాత పెళ్ళి ఇంకా నాలుగురోజులుందనగా పెద్దవాళ్ళనడిగి, కాబోయే భార్యను హోటలుకూ..ఆ తర్వాత సినిమాకూ తీసుకెళ్ళాడు.

తాము పెట్టిన నాలుగు గాజులూ అటొకటీ..ఇటొకటీగా వేసుకుని మధ్య మళ్ళీ ఆ మూల నుంచి ఈ మూలకు నీలిరంగు మట్టిగాజులతో తయారయింది గౌతమి.

''చేతులకు అన్నన్ని గాజులెందుకు?'' కాఫీ సిప్ చేస్తూ అన్నాడు కాబోయే పెళ్ళికొడుకు యశ్వంత్.

## ఇతని గురించే

**కొంతమందిని చూస్తే చాలాసేపు అలాగే చూస్తుండిపోవాల్సి వస్తుంది. ముంబయ్‌లోని ఓ స్టార్ హోటల్‌కి వెళ్ళిన ఫర్దీన్‌కి ఇలాంటి అనుభవమే ఎదురైంది. కాకపోతే ఫర్దీన్‌కి ఇందుకు వ్యతిరేకమైన అనుభవం ఎదురైంది. ఏంటంటే ఫర్దీన్ ఖాన్ మొన్నామధ్య వెళ్లిన ఆ స్టార్ హోటల్ మేనేజర్ కామెంట్లన్నీ ఇతని గురించే కావడం గమనార్హం. ఇంతకీ ఫర్దీన్‌లో అతనికి నచ్చిన అంశాలేంటంటే పుట్టుమచ్చలట. వండర్‌గా ఉంది కదూ!**



''నాకు ఇష్టం!'' క్లుప్తంగా సమాధానం చెప్పింది గౌతమి.

''చదువుకున్నదానివి..పల్లెటూరిదానిలా అలా ఏం బాగుంది?''

''నాకు బాగుంటుంది. చదువుకున్న దాన్నయినా ఆడపిల్లను. ఆడపిల్లకు బొట్టు, పూలు, గాజులు అలంకారాలు..!''

గౌతమి సమాధానం చెప్పిన తీరు చూసి 'ఈ పిల్ల కాస్త మొండిదానిలా వుంది. నాకిష్టమైన రీతిలో రేపు నడుచుకుంటుందో లేదో..!' అని అనుమానించాడు యశ్వంత్.

ఇంటికొచ్చి తల్లితో పదేపదే అదే సందేహం వ్యక్తం చేస్తే ''పెళ్ళయితే తనే దారికొస్తుందిలేరా..పుట్టింట్లో గారాబంగా పెరిగిన పిల్లలా వుంది'' అంది తల్లి సావిత్రి. అయినా కొడుకు సంతృప్తి చెందనట్లు కనిపించడంతో-

''అలా లక్షణంగా సంప్రదాయబద్ధంగా వుండే పిల్లలయితేనే రేపు మనం చెప్పిన మాట వింటారురా. ఫ్యాషన్ల పేరిట మగపిల్లల డ్రస్సులు వేసుకుని, జుట్లు కత్తిరించుకుని 'హాయ్..యా..' అంటూ స్టయిల్‌గా ఇంగ్లీషు మాట్లాడుతూ మిడిసిపడే మోడ్రన్ పిల్లలే కొరకరాని కొయ్యల్లా మొండితనంతో ప్రవర్తిస్తుంటారు. గౌతమి ముఖం చూస్తుంటే తెలియటంలా...చాలా అమాయికంగా, అణకువగా వుండే అమ్మాయిలానే వుంది..'' అని భరోసా ఇచ్చింది. 'కాబోలు' అనుకున్నాడు యశ్వంత్.

'పెళ్ళయినాక మెల్లిగా చెప్పి తనకు నచ్చినట్లు మార్చుకోవచ్చులే..' అని తనకు తాను సర్దిచెప్పుకున్నాడు.

ఒక చేతికి రోల్డ్‌గోల్డ్ రిస్ట్‌వాచి, మరో చేతికి నైస్‌గా ఒక్కటంటే ఒక్కటి..గోల్డ్ బ్యాంగిల్ వేసుకుని స్టయిల్‌గా ఫైల్స్ ముందేసుకుని పనిచేసే తన ఆఫీసులో అమ్మాయిలు గుర్తుకొచ్చారు ఆ సమయంలో యశ్వంత్‌కు.

పెళ్ళిపీటల మీద మళ్ళీ దర్శనమిచ్చిన గౌతమి చేతుల గాజులు చూసి-

'పెళ్ళికూతురు కదా..ఈ సమయంలో ఎవరయినా ఇలాగే వేసుకుంటారు..' అని సరిపుచ్చుకున్నాడు.

శోభనం నాడు...తెల్లచీర, తెల్లబ్లౌజు, వాటికి మ్యాచింగ్‌గా తెల్లగాజులు..వేసుకుని చేతిలో పాలగ్లాసుతో గదిలోకొచ్చిన గౌతమిని చూసి..''ఈరోజు కూడా ఇన్ని గాజులా?!'' అన్నాడు.

తన కౌగిలికి ప్రతిస్పందన ఇవ్వకుండా సిగ్గుపడుతూ నిల్చున్న భార్య రెండు చేతులనూ తనే పట్టుకుని తన వీపు చుట్టూ చుట్టుకుంటున్నప్పుడు 'గలగలా' శబ్దం చేసాయి గాజులు.

''ఈ శబ్దం మన ఏకాంతానికి ఆటంకం కలిగిస్తుంది. అదీగాక బయట ఉన్నవాళ్ళకు మన శృంగార రహస్యాలను చేరవేస్తుంది'' అన్నాడు యశ్వంత్.

''ఏం కాదు!'' అని క్లుప్తంగా సమాధానం చెప్పి ఊరుకుందేగానీ ఆ గాజులు తీసి, కాసేపు ఏ టేబుల్ మీదో పెడతానని అనలేదు గౌతమి. దాంతో భంగపడి తెల్లవార్లూ భార్య చేతి గాజుల రొదను అయిష్టంగానే భరించాడు యశ్వంత్.

'కొత్త ఇల్లు..కొత్త వాతావరణం' అన్న బిడియం ఏమాత్రం లేకుండా పొద్దున్నే లేచి ఇల్లూడ్చి, ముగ్గులేసి, వంటింట్లో తనకు సాయపడుతున్న కోడల్ని చూసి ముచ్చటపడింది అత్తగారైన సావిత్రి.

ఇంతలో బైట సైకిల్ బెల్ వినిపించటంతో ''పాలవాడు వచ్చినట్లున్నాడు..వెళ్ళి పాలు తీసుకుని రామ్మా'' అంది ఆమె కోడల్ని ఉద్దేశించి. గిన్నె పట్టుకుని బైటకెళ్ళింది గౌతమి.


ఇంతలోనే వాకిలిలో నుంచి పెద్దగా గౌతమి గొంతు వినిపించింది.

ఏమయిందోనని వంటింట్లో నుంచి సావిత్రి, బెడ్‌రూంలో నుంచి యశ్వంత్ ఒక్క ఉదుటున బయటికి వచ్చారు.

పాలవాడితో కొట్లాడుతోంది గౌతమి-

''ఇవి పాలా? నీళ్ళా..? పాలలో నీళ్ళు

కలుపుతున్నావా? లేక నీళ్ళలో పాలు కలుపుతున్నావా? ఇలా కల్తీలు చేయడం నేరం తెల్సా? రేపటినుంచీ తీసిన పాలు తీసినట్టు తెస్తావా..కల్తీ నిరోధకశాఖ వాళ్ళకు కంప్లయింట్ చెయ్యమంటావా?'' అంటోంది గౌతమి.




పాలవాడు కొత్తకోడలిగారి నుంచి అలాంటి మాటలు ఊహించలేదేమో.. నోరెళ్ళబెట్టి, గుడ్లు తేలేసి...చివరకు ఎలాగో కోలుకుని..''ఎన్నో ఏళ్ళుగా పోత్తన్నాను పాలు..పెద్దమ్మగారు ఎన్నడూ ఇట్టా అనలేదు'' అని నసిగాడు.

''ఆ అమ్మగారు అనలేదేమో. వినియోగదారుల హక్కులనేవి కొన్ని ఉంటాయని ఆ అమ్మగారికి తెలిసుండదు. నేను అంటున్నాను. విను. పైగా ఈ పాలల్లో కలిపే నీళ్ళు ఏ కుంటల్లోవో, ఎంత అపరిశుభ్రమైనవో! రోగాలొస్తే ఎవరిది బాధ్యత?'' అంటూ అతన్ని సవాల్ చేయటం మొదలుపెట్టింది గౌతమి.

వెనక నిల్చుని ఇదంతా చూస్తున్న సావిత్రి ఆశ్చర్యంతో బుగ్గలు నొక్కుకుంది. 'హవ్వ! కొత్త కోడల్ని..ఇరుగు పొరుగు వింటే నవ్వుతారు అని కూడా లేదు' అనుకుంది మనసులో. భార్య ప్రవర్తన యశ్వంత్‌కూ ఆశ్చర్యం కలిగించేదేమో..తల వంచుకుని తన రూమ్‌లోకి వెళ్ళిపోయాడు...చిరుబురులాడుతూ.

సావిత్రి కోపం పట్టలేక..''ఆడపిల్లవు! కొత్తకోడలివి! అంత పెద్ద గొంతుతో..గుమ్మం ముందు నిల్చొని అలా! ఇదేమయినా బాగుందా గౌతమీ!'' అంది కోడలితో.

''అన్యాయాల్నీ..మోసాల్నీ..సహించగూడదు అత్తయ్యా..మనం మాట్లాడకుండా ఊరుకుంటే వాళ్ళు మనల్ని మరింత మోసం చేస్తారు. మనం డబ్బులివ్వటం లేదా..పుణ్యానికి పోస్తున్నాడా పాలు?'' అంటూ అత్తగారి చేతిలో నుంచి వెజిటబుల్ కట్టర్ తీసుకుని చకచకా కూరలు తరగటం మొదలుపెట్టింది గౌతమి.

ఇంకేం మాట్లాడుతుంది అత్తగారు. తను అన్నది ఒక ఉద్దేశంతో అయితే, కోడలు మరో ఉద్దేశంతో మాట్లాడుతుంటే! అందుకే మౌనంగా వుండిపోయింది అప్పటికి.

ఆ రాత్రి భర్త యశ్వంత్ మంచీ, చెడూ చెప్పబోతే అతనితోనూ అలాగే మాట్లాడి- మరో మాటకు వీలులేకుండా చేసింది గౌతమి.

అంతేగాక... 'ఇది పెద్ద కొంపలంటుకుపోయే విషయం కాదు' అన్నట్టుగా ఆ టాపిక్‌ను అవలీలగా తీసి పక్కకు పెట్టి ''రేపు మోర్నింగ్ నాకు బ్యాంక్ ఇంటర్వ్యూ వుంది..మీరు ఆఫీసుకు వెళ్తూ వెళ్తూ నన్ను కాస్త డ్రాప్ చేస్తారా?'' అని అడిగింది.

ఈసారి మరింత ఆశ్చర్యపోతూ- ''నీకు ఇంటర్వ్యూనా? నువ్వు జాబ్ చేస్తావా?!'' అన్నాడు యశ్వంత్.

''ఎందుకంతలా ఆశ్చర్యపోతున్నారు. నేను బి.కామ్ చదివాను. బ్యాంకు రిటన్ టెస్ట్ పాసయ్యాను. ఖాళీగా ఇంట్లో కూర్చుని సమయాన్ని వృథా చేసే బదులు ఆర్థికంగా నా కాళ్ళ మీద నేను నిలబడగలిగితే అది మంచి పనే కదా..'' అంది గౌతమి, ఆత్మవిశ్వాసం ప్రతిమాటలో ఉట్టిపడుతుండగా.

ఆ మాటలు అంతగా రుచించలేదు యశ్వంత్‌కు.

అయినా ఏం మాట్లాడితే ఏం వాదనకు దిగుతుందోనని మౌనంగా వుండిపోయాడు.

★ ★ ★

రాత్రి ఎనిమిది గంటలయింది.

ఆఫీసు ఫైల్స్ ఏవో చూస్తూ కూర్చున్నాడు యశ్వంత్.


''నేను హెల్ప్ చేయనా?'' అంది గౌతమి.

''అవసరం లేదు..'' అన్నాడు యశ్వంత్.

భార్య బ్యాంక్ ఉద్యోగంలో చేరినప్పటినుంచీ కాస్త ముభావంగా వుంటున్నాడు. ఆడవాళ్ళు ఉద్యోగం చేయటం ఇష్టమే యశ్వంత్‌కు. కానీ తన భార్య మాత్రం కాదు. తన ఆఫీసులో పనిచేసే అమ్మాయిల తెలివితేటలు, చురుకుదనం, హుందాతనం మనసులోనే మెచ్చుకుంటూ వుంటాడు. కానీ తన ఇల్లాలు మాత్రం ఇంటిపనులకు మాత్రమే పరిమితమైతే బాగుంటుందన్నది అతని అభిప్రాయం. మొట్టమొదటిసారి పెళ్ళి చూపుల్లో గౌతమిని చూసినప్పుడు తను అమాయకురాలని, పదహారణాల పల్లెటూరి పడుచు బాపతు అని, తను ప్రయత్నించి ఆమెను కొంచెం ఫ్యాషనబుల్‌గా, మోడ్రన్‌గా మార్చుకోవాలనీ అనుకున్నాడు. కానీ పెళ్ళయిన తర్వాత ఆ గౌతమిలో మరో కొత్త గౌతమిని

## క్వాలిటీ ముఖ్యం

**శిల్పా షెట్టి ఎప్పుడూ వైరైటీగా నిర్మించే సినిమాల్లో నటించాలనుకుంటుంది. ఆమె అభిరుచి తగ్గట్టే సినిమాలు కూడా ఉంటాయి. 'అసలు సినిమాని ఎంపిక చేసుకునేముందు ఏమాలోచిస్తావు?' అని అడిగితే 'క్వాలిటీ గురించి ఆలోచిస్తాను' అని చెబుతోంది. 'ఏడాదికి ఎన్ని సినిమాలు చేశామన్నది కాదు. ఎలాంటి సినిమాలో నటించామన్నది ముఖ్యం. ఇప్పుడు నా చేతిలో రెండు మూడు సినిమాలు ఉన్నాయి. వాటి గురించే ఆలోచిస్తున్నాను' అంటోంది శిల్పా.**



చూస్తున్నాడు. అదే చాలా చిరాకుగా, అసహనంగా ఉంది యశ్వంత్‌కు. అందుకే ఆమె ఆఫీసుకెళ్తున్న మొదటి రోజు నఖశిఖ పర్యంతం ఎగతాళిగా చూసి ''చేతులనిండా అలా గాజులేసుకునే ఆఫీసుకెళ్తావా?'' అన్నాడు ఎద్దేవాగా.

''నేను చేయబోయే ఆఫీసు పనికి నా గాజులేం అడ్డం?'' అని ఎదురుప్రశ్న వేసింది గౌతమి.

''నవ్వుతారు అందరూ. వర్కింగ్ ఉమెన్ చాలా స్టైయిల్‌గా, ఫ్యాషన్‌బుల్‌గా వుంటారు..'' అన్నాడు యశ్వంత్ భార్య కళ్ళలోకి సూటిగా చూస్తూ. ఆ మాటలకు అదోలా నవ్వింది గౌతమి.


''వర్కింగ్ ఉమెన్ గురించి మీకు తెలిసింది చాలా తక్కువ. ఇంటిపనికీ, ఆఫీసు పనికీ సమన్వయం కుదుర్చుకునే నేపథ్యంలో కుదురుగా కూర్చుని నాలుగు మెతుకులు కూడా తినకుండా ఖాళీ కడుపులతోనే పని చోటుకు పరుగులు తీస్తారు. ఉదయం పదిగంటల నుంచి సాయంత్రం

## వెరైటీలుక్

**ఎప్పుడూ ఒకేలా కన్పిస్తే ఏం బావుంటుంది? సినిమాల్లోలాగే కాస్ట్యూమ్స్ కూడా వెరైటీగా ఉండాలనుకుందో ఏమో మరి అమృతాఅరోరా ఇప్పుడు సెక్సీలుక్స్‌తో కుర్రకారుని కైపెక్కిస్తోంది. బాలీవుడ్ డ్రెస్ డిజైనర్ ఇందుకోసం తనవంతు సాయం చేస్తున్నారు. అమితాబ్, ఐశ్వర్యారాయ్, సల్మాన్‌ఖాన్, ప్రియాంకాచోప్రాలకు డ్రెస్‌లు డిజైన్ చేసి ఇచ్చే విక్రమ్ ఫద్నిస్ అమృతాకోసం ఇప్పుడు డ్రెస్‌లు డిజైన్ చేస్తున్నాడు. ఈ కొత్త డ్రెస్‌లు ముంబయ్ మార్కెట్‌ని ముంచెత్తుతున్నాయి.**

ఐదు గంటల దాకా కుర్చీకి అతుక్కుని కూర్చునే నిండుగర్భిణులు, మనసులోనే ఏడ్చే బాలింతలు, పిల్లలను ఆయమ్మ ఎలా చూస్తోందో అని నిత్యం వ్యథపడే తల్లులు..వీళ్ళంతా ఉంటారు వర్కింగ్ ఉమెన్‌లో. ఈ విషయంలో అవగాహన లేనివాళ్ళకు మాత్రం లిప్‌స్టిక్ పెదాలు, టైపు మిషన్ మీద కదలాడే నాజూకు వేళ్ళు, స్లీవ్‌లెస్ బ్లౌజులు, అందంగా కళ్ళముందు బొమ్మ కడుతుంటాయి..'' అంది గౌతమి.

తల తిరిగిపోయింది ఆ మాటలతో యశ్వంత్‌కు. ఇంతవరకూ ఉద్యోగంలో ప్రవేశించని ఈవిడకు ఇన్ని విషయాలు ఎలా తెలిసాయో అర్థం కాలేదు ఎంత ఆలోచించినా. ఇన్‌డైరెక్టుగా తనమీద విసిరిన విసురు ఎక్కడ తగలాలో అక్కడ తగలటంతో తేలుకుట్టిన దొంగలా మరేమీ మాట్లాడకుండా మౌనంగా అక్కడినుంచి వెళ్ళిపోయాడు.




గౌతమి చేతుల గాజులు సవరించుకుంటూ పెద్ద పెద్ద అంగలతో బయటికెళ్ళి ఆటో పిలిచి అందులో కూర్చుంది.

మొట్టమొదటిరోజే ఆటోకు ముప్పయి రూపాయలు ఖర్చు కావటంతో..'ఇలా అయితే లాభం లేదు. రేపే అన్నయ్యకు ఫోన్ చేసి చెప్పాలి.

అక్కడున్న నా కెనటిక్ హోండా వెంటనే ట్రాన్స్‌పోర్ట్‌లో వేసి పంపించమని' అని అనుకుంది గౌతమి.

★ ★ ★

ఆరోజు ఆదివారం. పగలంతా తన బెడ్ మీద పడుకుని నిద్రపోయిన యశ్వంత్ అప్పుడే లేచి మెట్లు దిగి కిందికి వచ్చి ముందుగదిలో ఎవరో చాలామంది ఆడవాళ్ళు ఉండటం చూసి నేరుగా వంటింట్లోకి వెళ్ళి ''అమ్మా ఈరోజు మనింట్లో ఏదయినా పేరంటమా?'' అని అడిగాడు. టీ పెడుతున్న సావిత్రి..''మనకు అంత అదృష్టం కూడానా..అది పేరంటం కాదు, వేడుకా కాదు. మీ ఆవిడ ఏదో మహిళా మండలి పెడుతోందట. ఆడవాళ్ళందర్నీ కూడగట్టుకొచ్చి ఇంట్లో మీటింగ్ పెట్టింది. ఈవిడగారు ప్రెసిడెంటట..వాళ్ళంతా సభ్యులట. లక్షణంగా కాపురం చేసుకుంటూ ఇంటిపట్టున ఉండక ఆ ఉద్యోగం ఏమిటి..ఇంటిని ఇలా సంత చేస్తూ ఈ మీటింగ్‌లేంటి..సిగ్గులేకపోతే సరి!'' అంది సావిత్రి నిరసనగా.

తన భార్య పనులు తనకేగాదు తన తల్లికీ నచ్చటం లేదని తెలిసిపోయింది యశ్వంత్‌కు.

దాంతో లోపలినుంచి కోపం తన్నుకుని వచ్చింది. వాళ్ళంతా వెళ్ళిపోయే దాకా అసహనంగా పెద్ద పెద్ద అంగలతో హాల్లో పచార్లు చేసి, వీధి తలుపేసి గౌతమి లోపలికి రాగానే ''ఇంట్లో ఏమిటీ సంత?'' అన్నాడు కోపంగా.

''అదేం భాష? సంతేమిటి సంత? ఆడవాళ్ళని గౌరవించటం చేతగాదా మీకు?'' తనూ కోపంగానే అంది గౌతమి.

''చేస్తున్న ఉద్యోగం చాలక ఇంకా ఈ మహిళా మండలులు ఎందుకు?''



''మగవాళ్ళు ఎవరూ ముందుకొచ్చి ఆడవాళ్ళను ఎలాగూ రక్షించలేరు గనుక..మనవాళ్ళను మనమే రక్షించుకోవాలన్న నిర్ణయానికి మేము వచ్చాం..''

''అయితే రేపటినుంచీ నువ్వు రోడ్డున పడి..ఈ ఇంటి పరువునూ రోడ్డున పడేస్తావా? ఫలానా వారి కోడలు ధర్నాలు చేస్తోందనీ, బ్యానర్లు పట్టుకుని రోడ్డుమీద కేకలేసుకుంటూ తిరుగుతోందని పేపర్లకెక్కితే ఎంత పరువుపోతుంది.''

''నేను పరువు తక్కువ పని ఏమీ చేయబోవటం లేదు. నలుగురికి మంచి జరిగే, నలుగురు సుఖంగా బతకటానికి వీలుండే ఒక సేవా కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నాను. అదీ మీకు తప్పనిపిస్తే నాది ఒక్కటే సమాధానం. నేను మొదట గౌతమిని! ఆ తరువాతనే ఫలానా వారి భార్యను! ఫలానా వారి కోడల్ని! ఈ విషయం గుర్తించి భర్తనన్న ఆధిక్యభావంతో నా ప్రయత్నాన్ని మీరు ఆపకుండా వుంటే మంచిది'' అంటూ నా నిర్ణయానికి తిరుగులే

దన్నట్టుగా సమాధానం కోసం ఎదురు చూడ కుండా మెట్లెక్కి రీడింగ్ రూమ్ వైపు వెళ్ళింది గౌతమి.

ఆ నిర్లక్ష్యానికి వళ్ళు మండింది యశ్వంత్‌కు.

వంటింట్లో నుండి కోడలి మాటలను విన్న సావిత్రి మాత్రం ఆలోచనలో పడింది.

ప్రవహించే జలపాతాన్ని ఎవ్వరూ ఆపలేరు.

భూమిలోని విత్తును మొలకెత్తకుండా ఎవ్వరూ నిరోధించలేరు. సూర్యుడ్ని ఉదయించకుండా ఎవ్వరూ చేతులు అడ్డం పెట్టలేరు. అలాగే గౌతమి మనసులోని భావప్రవాహాన్ని, ఆశయాల మొల కను, ఈ లోకానికి అందించబోయే కొత్త జీవితపు వెలుగులను ఎవ్వరూ ఆపలేరు.

అందుకే ముందుకు..మున్ముందుకు అడుగులు వేసింది గౌతమి.

తన వెనక నడిచే స్త్రీలకు తను నాయకత్వం వహిస్తూ.. ఉద్యమ స్ఫూర్తితో సినిమా హాళ్ళలో అసభ్య, అశ్లీల పోస్టర్స్‌ను చింపించింది. సెక్స్ సిని మాలు తెరమీద ఆడకుండా చూసింది.

సారా కుండల్ని పగల గొట్టించింది.

భార్యల్ని బాధపెడుతున్న భర్తల్ని, ఆడపిల్లల్ని వేధిస్తున్న పోకిరీ వెధవలని, విటులను, మోసగా ళ్ళను అందర్నీ పత్రికల కెక్కించింది, పోలీస్ స్టేషన్ వైపు నడిపించింది.

రోజుకొక వార్తను మోసుకొస్తూ..పత్రికల చేత ప్రశంసలందుకుంటున్న భార్యను చూసి యశ్వం త్‌లో అసహనం పెరిగిపోయింది.

అత్త సావిత్రి మాత్రం 'నా కోడలు నా ఇంటికే పరి మితం కావాలనుకున్నాను. ఇంతమంది స్త్రీల జీవి తాలను అది ఉద్ధరిస్తుంటే..ఇప్పుడనిపిస్తోంది.. నేను ఎంత సంకుచితంగా ఆలోచించానా అని' అనుకుంది.

కూతురు చేస్తున్న ఘనకార్యాలను కొడుకుల నోట విని ఖంగారు పడిపోయిన కౌసల్య ఓరోజు హడావుడిగా గౌతమి బ్యాంకుకు ఫోన్ చేసి ''ఏమిటే ఇదంతా..ఏంటేంటో చేస్తున్నా వని..అన్నయ్యలు చెబితే విని పేపర్లు తెప్పించుకుని చూసాను. మీ అత్తగారికి నీమీద కోపం రాలేదు కదా..అన్నీ మీ ఆయనకు చెప్పే చేస్తున్నావా?'' అని ఆరాటంగా అడి గింది.

''అమ్మా..నువ్వు నీ పరిధి దాటి బయటకు రావాలమ్మా. వస్తేగానీ నేను ఏం చేస్తున్నదీ నీకు అర్థంకాదు'' అంది గౌతమి.

అడిగిందానికి సూటిగా సమాధానం చెప్పకుండా ఏదేదో మాట్లాడుతున్న కూతురి మాటలు సరిగా అర్థంకాక ''సరే! ఉంటాను. జాగ్రత్త.

ఏది చేసినా నిదానంగా ఆలోచించి చెయ్'' అని ఫోన్ పెట్టేసింది కౌసల్య.

గౌతమి తనూ ఫోన్ పెట్టేసి..పేమెంట్స్ కౌంటర్ దగ్గర సింగిల్ విండో ముందు కస్టమర్స్ ఇద్దరు వెయిట్ చేస్తుండటంతో చకచకా అటు అడుగులు వేసింది.

మహిళామండలి కార్యక్రమాల్లో తానెంత బిజీ అయినా బ్యాంకు బాధ్యతలకు మాత్రం వీసమెత్తు కూడా లోపం, తాత్సారం జరగనివ్వదు గౌతమి.

అంతేకాదు..ఉద్యోగ నిర్వహణలో అవసరమొ చ్చినప్పుడు ప్రాణత్యాగానికైనా సిద్ధపడుతుందన్న విషయం ఆ సాయంత్రం నిరూపితమైంది.

కస్టమర్స్‌లా వచ్చిన ఇద్దరు నడివయసు మగ వాళ్ళు కౌంటర్ ముందు మనీ విత్ డ్రా చేయటా నికి నిల్చున్నట్టు నిల్చుని రహస్యంగా పిస్టల్ చూపిస్తూ ''నీదగ్గర వున్న నోట్ల కట్టలన్నీ ఇలా ఇవ్వు..అరిచావంటే షూట్ చేస్తాం..కస్టమర్స్‌కు ఇస్తున్నట్టే ఇవ్వాలి..'' అంటూ బెదిరించారు.

ముందు ఒక్కసారిగా 'షాక్'కు గురైె అంతలోనే తేరుకుని సంయమనం పాటిస్తూనే అరనిమి షంలో ఒక నిర్ణయానికి వచ్చి...చటుక్కున శరవే గంతో కుర్చీలోనించి లేచి రెండు చేతులను రెండు కత్తుల్లా చేసి ఇద్దరి మెడ మీదా రెండు దెబ్బలు ఒకే సారి వేసింది గౌతమి.

ఊహించని ఆ హఠాత్ పరిణామానికి బిత్తర పోయి ఏం జరిగిందో తెలుసుకునే లోగానే... ''దొంగ..దొంగ..సెక్యూరిటీ'' అని పెద్దగా అరి చింది.

అక్కడ కొంతదూరంలో వున్న సెక్యూరిటీ గార్డ్ ఉలిక్కిపడి..జరిగింది వెంటనే గ్రహించి వాళ్ళిద్ద రినీ గన్ గురి పెట్టి పట్టుకున్నాడు. లొంగిపో యారు ఇద్దరూ.

అంతవరకూ ప్రాణాలు అరచేతిలో పట్టుకుని బితుకు బితుకుమంటూ నిల్చున్న బ్యాంక్ స్టాఫ్ గట్టిగా ఊపిరి పీల్చుకున్నారు. ఆ తరువాత అందరూ గుమికూడి గౌతమిని ప్రశంసలతో ముంచెత్తారు.

బ్యాంక్ మేనేజర్ అయితే ఆమె ధైర్యాన్ని మరీ మరీ మెచ్చుకున్నాడు.

''మీరు కరాటే ఎప్పుడు నేర్చుకున్నారు?'' అడి గింది కొలీగ్ శాంత ఆశ్చర్యంగా.

''మా అన్నయ్యల దగ్గర సరదాగా నేర్చుకు న్నాను. సరదాగా నేర్చుకున్న విద్య ఇప్పుడు అనుకో కుండా ఉపయోగపడింది'' అంది గౌతమి నవ్వుతూ. ఆ సాయంత్రం ఇంటికెళ్ళాక బ్యాంక్‌లో జరిగిన సంఘటన కావాలనే భర్తకు, అత్తగారికి చెప్పలేదు గౌతమి. అయినా..పొద్దున్నే వచ్చి ఇంటిముందు వాలే పేపరు ఆ వార్తను వాళ్ళ దగ్గరికి మోసుకొచ్చింది.

''నువ్వేనా ఆ పని చేసింది! నమ్మలేకపోతు న్నాను..'' అంది అత్తగారు. హీరోల్లాంటి మగ వాళ్ళు చేయాల్సిన పనిని...ఒక ఆడది అయిన తన భార్య చేయటం..అందుకు అందరూ ఆమెను మెచ్చుకోవటం చేదుమందు మింగినంత వెగటుగా వుంది యశ్వంత్‌కు. అందుకే కోపం, కసి ఆపుకో లేక అన్నాడు ''ఆడ లక్షణం..ఎంత వెతికి చూసినా ఒక్కటీ కనిపించదు నీలో..బాగా బరితెగించావ్!'' అన్నాడు.

దెబ్బతిన్న పాములా చటుక్కున తలతిప్పి ''షటప్'' అంది గౌతమి.

ఆ ఆఖరి మాటలు 'బరితెగించావ్' అన్న ఆ పద ప్రయోగం అమిత ఆగ్రహం తెప్పించింది ఆమెకు. భర్త ధోరణి జుగుప్స కలిగించింది.

తన మనస్తాపాన్ని చల్లార్చుకోవటం కోసం అన్నట్లు..తన రెండు ముంజేతులను పైకి ఎత్తి తన కిష్టమైన గాజులవంక తనివితీరా చూసుకుంది గౌతమి...'ఈ గాజుల చేతులు పనివేళ చీపిరి పట్టు కోగలవు. వంటింట్లో గరిట పట్టుకోగలవు. ఆఫీ సులో కలం పట్టుకోగలవు. అవసరమొచ్చినప్పుడు కత్తిని పట్టుకుని చెడును అంతం చేయగలవు. ఈ గాజులు చేతులు ఎన్ని ఘనకార్యాలయినా చేయగ లవు.

ఈ విషయం గుర్తించినది గనకనే మహారాష్ట్రలో 'వర్షకాలే' అనే ఓ స్త్రీ మహిళ కోసం తను పెట్టిన 'భారతీయ స్త్రీవాది పక్ష' అనే రాజకీయ పార్టీకి పార్టీ గుర్తుగా గాజులు పెట్టింది. కావా లంటే ఆ పార్టీలో మగవాళ్ళకూ సభ్యు లుగా స్థానం ఇస్తానని ప్రకటిస్తూ, వాళ్ళు పార్టీ సభలకు వచ్చేటప్పుడు చేతికి గాజులు వేసుకుని రావాలని కండీ షన్ పెట్టింది.

స్త్రీ, పురుష భేద భావాలు తొలగిపో వటానికి, ఆడవాళ్ళను ఈ మగవాళ్ళు చిన్నచూపు చూడకుండా ఉండటా నికి, స్త్రీ శక్తి ఏమిటో తెలియచెప్పటా నికి ఎంత అద్భుత ప్రయత్నం అది!' అనుకుంది గౌతమి.

*

